# YSR చేయూత

## YSR చేయూత లబ్ధి దారుల వివరాల పునః పరిశీలనకు ప్రామాణిక క్రియా విధానము

## (SOP)

**ఉద్దేశము**

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్న 45 నుండి 60 సంవత్సరాలు వయస్సు కలిగిన SC, ST, BC, మరియు మైనారిటీ మహిళలు కుటుంబాల యొక్క జీవన ప్రమాణాలను మెరుగు పరుచుటకు ప్రభుత్వము రూ 75000/-లు వివిధ కార్పోరేషన్ నుండి ఆర్థిక సహాయము అందిస్తున్నది.

**అర్హతలు**

1.కుటుంబ సభ్యుల మొత్తము ఆదాయము నెలకు గ్రామీణ ప్రాంతములో రూ. 10,000 /- లు, పట్టణ ప్రాంతములో రూ.12,000/- కలిగి ఉండాలి .

2. వై.యెస్.ఆర్. చేయూత పదకమునకు ఆధార్ కార్డు నందు ఉన్న వయస్సును ప్రామాణికంగా తీసుకోవటం జరుగుతుంది.

3. కుటుంబ సభ్యులందరికీ కలిపి సాగు భూమి మాగాణి ఉన్నట్లు అయితే 3 ఎకరాలు, మెట్ట భూమి అయితే 10 ఎకరాలు మరియు రెండు కలిపిన 10 ఎకరాలు మించకుండా ఉండాలి.

4.కుటుంబ సభ్యులలో ఎవరికీ 4 చక్రాల వాహనము ఉండరాదు. (టాక్సీ,ట్రాక్టర్,ఆటోలకు మినహాయింపు ఉంది).

5. కుటుంబ సభ్యులు ఎవరు ప్రభుత్వ ఉద్యోగస్తులు మరియు రిటైర్డ్ పెన్షన్ తీసుకునే వారు ఉండకూడదు. (పారిశుధ్య కార్మికులు మినహాయింపు )

6. పట్టణ ప్రాంతములోని కుటుంబము లో ఎవరి పేరున అయినా స్థలము ఉంటె 1000 చ.అడుగులు లోపల ఉండవలెను.

7. కుటుంబ సభ్యుల లో ఎవరు కూడా ఆదాయ పన్ను కట్టే వారు ఉండకూడదు.

8. YSR పించను పొందుతున్న వారు కూడా ఈ పథకానికి అర్హులు

9. కుటుంబము నివసిస్తున్న గృహము యొక్క విద్యుత్ వినియోగము నెలకు 300 యూనిట్స్ లోపల ఉండవలెను. (6 నెలలకు సరాసరి 1800 యూనిట్ మించరాదు)

10. అర్హత కలిగిన వారు సమగ్ర కుల ధృవీకరణ పత్రము కలిగి ఉండలవలెను .

## సామాజిక తనికీ చేయు విధానము (SOP)

1 YSR చేయూత అమలు కార్యక్రమములో బాగంగా లబ్ది దారుల వివరాలను గ్రామ/ వార్డ్ వాలంటీర్ ద్వారా సేకరించడం జరిగింది.ఈ వివరాలను, వివిధ శాఖల ద్వారా పరిశీలించిన సమాచారమును బట్టి అర్హుల మరియు అనర్హుల జాబితాను గ్రామ వార్డు సచివాలయముల లాగిన్ కు ఇవ్వడము జరుగుతుంది.

2. YSR చేయూత లబ్దిదారులు డాక్యుమెంట్స్ క్షేత్ర తనికీ కొరకు APCFSS నుండి యాప్ ను తయారు చేసి, గ్రామ / వార్డు సచివాలయల ఎడ్యూకేషన్ అసిసెంట్లు కు ఇవ్వబడుతుంది.

3. గ్రామ / వార్డు సచివాలయలకు క్షేత్ర తనికీ కొరకు APCFSS నుండి ఒక వీడియో ను తాయారు చేసి ఇవ్వడము జరుగుతుంది.

**అనర్హుల జాబితాను పునః పరిశీలించవలసిన అంశాలు**

| క్ర.సం | సమస్య | పరిశీలించవలసిన అంశాలు |
|---|---|---|
| 1 | వయస్సు నిర్ధారణ | జి.ఓ నం. 174 లోని 10 వ పేరా ప్రకారం<br>ఎ) ఆదార్ కార్డు మరియు రేషన్ కార్డుల పరిశీలన<br>బి) వ్యక్తిగత ధృవీకరణ పత్రాలను పరిశీలన చేయడం (జనన ధృవ పత్రము, వితంతువు పింఛను కొరకు భర్త యొక్క మరణ ధృవీకరణ పత్రము, చేనేత మరియు కల్లుగీత ధృవీకరణ పత్రములు)<br>సి) పిల్లల ధృవీకరణ పత్రాలను పరిశీలన చేయడం (స్టడీ సర్టిఫికెట్లు)<br>డి) వివాహం జరిగే నాటికి వయస్సును లెక్కించడం ద్వారా (మగవారికి 21, ఆడవారికి 18 సంవత్సరాలు (రెండు సంవత్సరములు అటు ఇటుగా)<br>ఇ) వివాహ తేది ద్వారా (మ్యారేజ్ సర్టిఫికెట్)<br>ఎఫ్) స్థానికంగా విచారణ చేయడం మెడికల్ బోర్డు |

| | | |
|---|---|---|
| | | సర్టిఫికెట్లు |
| ౭ | ఆదాయము నిర్ధారణ | GO MS No ౭౦5 ప్రకారము బియ్యము కార్డ్ పరిశీలించవలెను |
| 3 | వ్యవసాయ భూమి నిర్ధారణ | భూమి రికార్డుల వివరాలు గ్రామాల వారీగా గ్రామ "1 బివెబ్ సైట్ "మీ భూమి" అడంగల్ ను/నమూనాను " ఇందులో పట్టాదారుని పేరు .నుండి డౌన్లోడ్ చేసుకోవలెను వివరణ మరియు భూమి ,సర్వే నెంబరు ,ఖాతా నెంబరు , పింఛన్ల .విస్తీర్ణము వివరాలు పొందుపరచియున్నవి గ్రామ" పరిశీలనకు వెళ్ళినవారు పైన తెలిపిన1 బి " నమూనాలో ఉన్న భూమి వివరాలతో పింఛనుదారుని భూమి వివరాలను సరిచూసుకుని క్షేత్ర స్థాయి పరిశీలనా పత్రంలో నమోదు చేసుకోవలెనుస్థానిక విచారణ లేదా . రెవిన్యూశాఖ వారిచే ధృవీకరణ అవసరాన్ని బట్టి చేసుకోవలెను |
| 4 | నాలుగు చక్రాల వాహనం నిర్ధారణ | ఆర్.టి.ఓ నుండి ధృవీకరణ పత్రమును లేదా ఆర్.టి.ఓ వెబ్సైటు లో చూసి ద్రువికరించుకోవలెను. |
| 5 | విద్యుత్ వినియోగం నిర్ధారణ | గత 6 నెలల విద్యుత్ బిల్లులు పరిశీలన.<br>కామన్ మీటర్ ఉన్న యెడల కుటుంబాల వారిగా విభజించవలెను. |
| 6 | ప్రభుత్వ ఉద్యోగి/పింఛనుదారులు | స్థానిక విచారణ.<br>సంబంధిత వెబ్ సైట్ నందు పరిశీలించవలెను. |
| 7 | పట్టణ ప్రాంతంలో నివాస భవనం | సంబంధిత మున్సిపల్ కమిషనరు వారి నుండి ధృవీకరణ |

4.పైన పొందుపరిచిన వివరములేకాక, అదనముగా వున్న వివరములను "ఇతరములు" కాలమ్ నందు నమోదు చేయవలసి వున్నది.

5.గ్రామ/వార్డ్ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు పునః పరిశీలించిన డాక్యుమెంట్ లను యాప్ నందు నమోదు చేసి అప్లోడ్ చేయవలెను.

**ఈ కార్యక్రమాలను 27.07.2020 నుండి 29.07.2020 లోపల పూర్తి చేయవలెను.**

**సామాజిక తనిఖీ :**

1.గ్రామ/వార్డ్ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు పునః పరిశీలించిన లబ్ధి దారుల జాబితాను సామాజిక తనిఖీ కొరకు గ్రామ/వార్డ్ సచివాలయాల ముందు ప్రదర్శించవలెను.

2.గ్రామ/వార్డ్ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు అనర్హుల వివరాలను పునః పరిశీలించిన తరువాత సంబందిత ఎమ్.పి.డి.ఓలు / మున్సిపల్ కమీషనర్ వారికి సమర్పించవలెను

3.ఎమ్.పి.డి.ఓలు / మున్సిపల్ కమీషనర్లు గ్రామ /వార్డు సచివాలయాయులు లబ్ధి దారుల సమాచారాన్ని మొత్తాన్ని మరొక సారి పరిశీలించి ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటె వాటిని కూడా పరిశీలించి తగు నిర్ణయము తీసుకోవలెను.

**ఈ కార్యక్రమాన్ని 30.07.2020 నుండి 03.08.2020 లోపల పూర్తి చేయవలెను.**

4.ఎమ్.పి.డి.ఓలు / మున్సిపల్ కమీషనర్లు ఆమోదము చేసిన లబ్ధి దారుల వివరాలను సంబదిత కార్పోరేషన్ executive Directors (ED) వారికి పంపవలెను.

5.Executive Directors (ED) వారు ఎమ్.పి.డి.ఓలు / మున్సిపల్ కమీషనర్లు పంపిన లబ్ధి దారుల వివరాలను కార్పోరేషన్ వారిగా జిల్లా కలెక్టర్ వారి ఆమోదము కొరకు సమర్పించవలెను.

6.జిల్లా కలెక్టర్ వారి ఆమోదము పొందిన లబ్ధి దారుల జాబితాను SC,ST,BC మరియు మైనారిటీ కార్పోరేషన్ Executive Directors(ED)లు online ద్వారా SERP కార్యాలయమునకు సమర్పించవలెను.

**ఈ కార్యక్రమాన్ని 04.08.20.20 నుండి 06.08.20.20 పూఎర్తి చేయవలెను**

పై వివరాలను ప్రభుత్వమూ విడుదల చేసిన YSR చేయూత కు సమంసించిన GO NO 636 ను మరియు మేమో నెంబర్ 1168432 లోని గమనము లోనికి తీసుకొని పరిశీలించవలెను.

పై కార్యక్రమాలన్నింటిని ప్రాజెక్ట్ డైరెక్టర్ DRDA వారు మరియు SC, ST, BC మరియు మైనారిటీ కార్పోరేషన్ Executive Director వారి సంన్వయముతో ఈ కార్యక్రమాలను పర్యవేక్షించవలెను.

**YSR చేయూత తుది అర్హత కలిగిన లబ్దిదారుల వివరాలను వెల్ఫేర్ అండ్ ఎడ్యూకేషన్ అసిసెంట్లు, గ్రామ / వార్డ సచివాలయములో A3 నాన్ టేరబుల్ పేపర్ లో ముద్రించి ప్రదర్శించవలెను.**

**sd/-**

పి. రాజా బాబు, ఐ.ఎ.ఎస్

ముఖ్యకార్యనిర్వహణ అధికారి

అందరు పధక సంచాలకులు, డి.ఆర్.డి.ఏ మరియు ప్రాజెక్టు అధికారులు, ఐ.టి.డి.ఏ

అందరు కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా SC,ST,BC మరియు మైనారిటీ కార్పోరేషన్ వారికి

అందరు మండల అభివృద్ధి అధికారులు/మున్సిపల్ కమిషనరు వారికి